మొక్కలు నాటేందుకు సన్నద్ధం

- నీలగిరి మున్సిపాలిటీలో 3.45 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు
- 13 నర్సరీలతోపాటు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెంపకం


నర్సరీలో పెంచుతున్న మొక్కలు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా నీలగిరి పట్టణంలోని నర్సరీల్లో 3.45 లక్షల మొక్కలు పెంచుతున్నారు. వర్షాలు మొదలుకావడంతో మొక్కలు నాటేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. పొదుపు సంఘాల మహిళలు 13 నర్సరీల్లో 2.50 లక్షల మొక్కలు పెంచుతున్నారు. అదేవిధంగా మహిళా ప్రాంగణం దగ్గర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మరో 95 వేల మొక్కలను పెంచుతున్నారు. పొదుపు సంఘాల మహిళలు, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెంచే మొక్కలు కలిపి మొత్తం 3.45 లక్షల వరకు ఉన్నాయి. పొదుపు సంఘాల మహిళలు పెంచిన మొక్కలను మున్సిపల్ యంత్రాంగం కొనుగోలు చేయనుంది. వర్షాలు మొదలు కావడంతో మొక్కలు నాటించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

సిద్ధంగా ఉన్న మొక్కలు..

ప్రభుత్వం ప్రతి సంవత్సరం పొదుపు సంఘాల ద్వారా నర్సరీలు ఏర్పాటు చేయించి వారినుంచి ఒక్కో మొక్కను రూ.10 కొనుగోలు చేయనుంది. ప్రతి సంవత్సరం 13 ప్రాంతాల్లో సంబంధిత మహిళలు నర్సరీల్లో మొక్కలు పెంచి మున్సిపాలిటీకి విక్రయిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి కల్పించినట్లు అవుతుందని ప్రభుత్వ భావన. నీలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ఖాళీ స్థలాలు, పార్కులు, రోడ్ల వెంట మొక్కలు నాటనున్నారు. కాలనీల్లోని ప్రజలకు అవసరమైన మొక్కలను పంపిణీ చేయడం, మిగతా వాటిని ఖాళీ స్థలాల్లో నాటనున్నారు. హరితహారం కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలను, వార్డుల ప్రజలను, విద్యార్థులను భాగస్వాములను చేయనున్నారు. నాటిన మొక్కలను సంరక్షించడానికి మున్సిపాలిటీ వాహనాల ద్వారా నీటిని అందించనున్నారు. అవి పెద్దయ్యే వరకు స్థానికులతో కలిసి మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షించనున్నారు. ఈ ఏడాది 3.45 లక్షల మొక్కలతోపాటు అవసరమైతే మరో లక్షకు పైగా మొక్కలు నాటించాలని మున్సిపల్ యంత్రాంగం భావిస్తోంది.

నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి



హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా ఈసారి 95 వేల మొక్కలు పెంచుతున్నాం. వర్షాలు కురుస్తుండడంతో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పొదుపు సంఘాలు, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న మొత్తం మొక్కలు 3.45 లక్షల నాటడానికి సిద్ధంగా ఉన్నాయి.

– కేవీ.రమణాచారి, మున్సిపల్ కమిషనర్

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చామలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 60 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అనంతరం చామలపల్లి గ్రామానికి చెందిన శంకరయాదవ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రచించి నిర్మించిన పాటల సీడీని ఆయన ఆవిష్కరించారు. పార్టీలో చేరినవారిలో కృష్ణయ్య, ఆవుల యాలాద్రి, నాగటి కుశలయ్య, నాగులు, కలకొండ మారయ్య, రాములు, వెంకటయ్య, యాదాద్రి, మంగళపల్లి వెంకటయ్య, రాచకొండ వెంకటాచారి, జంగయ్య, రాములు, ఆచారి, ఆంజనేయులు, లక్ష్మయ్య, మల్లయ్య, రఘుపతి, యేసు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మేక భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పెందోట వెంకటమ్మ, వెంకటయ్య, మేక కరుణాకర్ రెడ్డి, గొల్లూరి యాదగిరి తదితరులు ఉన్నారు.

వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు


రిలే దీక్ష చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు

నల్లగొండ టౌన్ : మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. సోమవారం స్థానిక మిషన్ భగీరథ కార్యాలయం ఎదుట కార్మికులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ 60 ప్రకారం కార్మికులకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. జేఏసీ జిల్లా జిల్లా చైర్మన్ జె.శ్రీనివాస్, కో చైర్మన్లు టి.కృష్ణ, బి.వెంకటేశం, కార్యదర్శులు ఎండీ జాని, శ్రీను, కె.సైదులు, లక్ష్మమ్మ, యాదమ్మ, సైదులు, శంకర్, రఫి, వెంకటమ్మ, నరేందర్, కృష్ణ, రవి, మధు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి


పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, తదితరులు

నకిరేకల్ : బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కోరారు. సోమవారం నకిరేకల్ మండలం పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం పాలెం గ్రామం నుంచి తన కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్ చేపట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్–గడపగడపకు పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, గుండా జలంధర్‌రెడ్డి, గునగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ ఎదుట కూలీల ధర్నా


ధర్నా చేస్తున్న కూలీలు

చిట్యాల : స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమ ఎదుట స్థానికులు ధర్నాకు దిగారు. కొన్నేళ్లుగా ఈ పరిశ్రమలో సమీపంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కూలీలు వందమంది వరకు పని చేసేవారు. కాగా ఇతర ప్రాంతాలకు చెందిన కూలీలు పనులు చేసేందుకు రావడంతో స్థానికులను పనులకు రానివ్వడం లేదు. దీంతో స్థానిక కూలీలు పరిశ్రమ ఎదుట ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలో స్థానిక కూలీలకు అవకాశం ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.

క్లుప్తంగా

స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ టౌన్ : జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ ఎదుట నిరసన దీక్ష చేస్తున్న స్వీపర్లకు సోమవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. దండెంపల్లి సత్తయ్య, పనస నర్సింహగౌడ్, ఎల్లయ్య, హనీఫ్, మేడిగ నాగయ్య, పూలమ్మ, ఇస్మాయిల్, స్వామి, అజిత్, లింగమ్మ, చాంద్‌పాష, యాదయ్య, ఎల్లమ్మ, వెంకన్న, గౌసియాబేగం పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టౌన్ : మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. రామకోటి, బొంగరాల నర్సింహ, సంధ్యారాణి, శారద, సత్తమ్మ, జయమ్మ, రాములమ్మ, శ్వేత, జంగమ్మ, యశోద, లాలమ్మ, సంపూర్ణ, సైదమ్మ, సుహాసిని, మల్లమ్మ, ఈదమ్మ పాల్గొన్నారు.

బకాయిలను విడుదల చేయాలని..

నల్లగొండ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలి సైదులు, పట్టణ అధ్యక్షుడు అలంపల్లి కొండల్, శివతేజ, ఎరిగి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల వినతి..

నల్లగొండ : తమకు ఆసరా పెన్షన్, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్రత్యేక ఆరోగ్యశ్రీ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ట్రాన్స్‌జెండర్లు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆదరణ లేక భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు.

నైట్ హాల్ట్ బస్సు కొనసాగించాలి

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రం నుంచి మోత్కూర్‌కు నైట్ హాల్ట్ బస్సు సర్వీసును నడపాలని కోరుతూ బీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఆర్టీసీ ఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. గతంలో నార్కట్‌పల్లి నుంచి మోత్కూర్‌కు నైట్ హాల్ట్ బస్సు ఉండేదని, బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు.

బ్యాగుల పంపిణీ


బ్యాగులు పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవా సభ్యులు

నల్లగొండ టౌన్ : యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. దేవరకొండ రోడ్డు, పానగల్, మిర్యాలగూడ రోడ్డులోని డైట్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. విమల, నిర్మల్‌రెడ్డి, పరుశరాములు, మహేష్, సురేష్, కిరణ్, స్వామి, వెంకట్ పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా పందిరి అశోక్

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్ నియామకమయ్యారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అశోక్‌కు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు.

ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా అశోక్‌నాయక్

మర్రిగూడ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు మర్రిగూడ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రమావత్ అశోక్‌నాయక్‌ను నియమిస్తూ సోమవారం మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షుడు విజయరామారావు ఉత్తర్వుల కాపీ అందజేశారు. మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ అనిల్‌రెడ్డి, భీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వీసం సుందర్, మార్నేని ప్రశాంత్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మర్రిగూడ : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్–2023లో భాగంగా మండలంలోని శివన్నగూడలో సోమవారం వ్యక్తిగత మరుగుదొడ్లు, డంపింగ్ యార్డు, కమ్యూనిటీ సోక్‌పిట్స్‌లను డీఆర్‌డీఓ కాళిందిని పరిశీలించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఎస్‌జీఓ కార్యకర్త సుధాకర్, ఏపీడీ రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, సర్పంచ్ చిట్యాల సబితయాదగిరిరెడ్డి, ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వరావు, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ పాల్గొన్నారు.


శివన్నగూడలో పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండ : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంపై హర్షం వ్యక్తం చేస్తూ క్లాక్ టవర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏ జేఏసీ జిల్లా చైర్మన్ కోరయాదగిరి, కో చైర్మన్ గనిపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి లతీఫ్, కన్వీనర్లు రామేశ్వరి, అమిత్, లింగస్వామి, శంకర్, స్వామి, శ్రీరాములు, బుట్టి శంకర్, నరేష్, అలివేలు, నరసింహ, రవి, ప్రసాద్, నజీర్, పాల్గొన్నారు.

చిట్యాల : తమను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏలు నాగిళ్ళ రఘు, శ్రవణ్, రమేష్, పారిజాత, మాధవి, మంజుల, స్వాతి, నర్సింహ, నజీర్ పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : దివ్యాంగులకు ఆసరా పెన్షన్ నెలకు రూ.4015 పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా బధిరుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల ఏడుకొండలు, గౌస్ అలీ, శివ, జాన్, రాఘవ, శ్రీకాంత్, పసల శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మైనార్టీలకు సబ్సిడీ రుణాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ చండూరు మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ముజాహిద్, సయ్యద్ వహీద్, అహ్మద్, లతీఫ్ పాషా, అబ్దుల్ అలీమ్, సాజిద్ , గౌస్‌పాషా, అజీమ్ తదితరులున్నారు.

మహిళలకు గజ్జెల పంపిణీ

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 6వ వార్డులో కోలాట బృందంలోని 30 మంది మహిళలకు రూ.12 వేల విలువ చేసే గజ్జెలను సోమవారం టీపీసీసీ నేత దైద రవీందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బిలి నరసింహ, దేవులపల్లి వెంకన్న, కౌసల్య, మహ్మద్, సర్వర్, దేవిక, యూసఫ్, అబ్దుల్‌మాజీద్, సైదులు పాల్గొన్నారు.

పుట్ట సత్తయ్యకు నివాళి

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పుట్ట సత్తయ్య దశదిన కర్మను సోమవారం నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. సత్తయ్య చిత్రపటానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొనసాగుతున్న సమ్మె


నకిరేకల్ : మెడకు ఉరి తాళ్లతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజక వర్గాల్లోని మండల కేంద్రాల్లో సోమవారం పంచాయతీ కార్మికులు సమ్మె కొనసాగించారు. కార్మికుల సమ్మెకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామానికి చెందిన జక్కల శ్రీను బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం మృతిచెందాడు. బాధిత కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.50వేల నగదును సోమవారం మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. అదేవిధంగా శ్రీను కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ.20 వేలు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు రూ.10 వేలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ రూ.10 వేలు అందజేశారు. జి యడవల్లికి చెందిన కాడింగు పాపమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమెకు పిల్లి రామరాజు రూ.10 వేలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ భారత వెంకటేశం, సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ కెసాని వెంకట్‌రెడ్డి, రావుల వెంకటేశంగౌడ్, ఎంపీపీ కరీం పాష, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, సర్పంచ్ కదారి కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ ఎర్రోల్ల సంజీవ, ఎంపీటీసీ పుష్పలతవెంకటేశం ఉన్నారు.

సమాజం తలదించుకునేలా మణిపూర్ ఘటన


నకిరేకల్ : మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నకిరేకల్ : దేశంలో బీజేపీ పాలనలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో మణిపూర్‌లో అత్యాచారాలు, దోపిడీలు గృహ దహనాలు, చర్చిలు, స్థిర చరాస్తులను ధ్వంసం చేయడం లాంటివి జరుగుతున్నాయన్నారు. ఈ ఘటనలపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చర్చ జరిపి అఖిల పక్ష కమిటీని వేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కందాల ప్రమీలా, బొజ్జ చిన వెంకులు, చింతపల్లి లూర్దు మారయ్య, వంటిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, ఏర్పుల తాజేశ్వర్, సుధీర్, వంగురి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

రామగిరి(నల్లగొండ): మణిపూర్‌లో జరిగిన ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఉమ్మడి నల్లగొండ క్రైస్తవ సంఘాల చైర్మన్ రేకల భద్రాద్రి డిమాండ్ చేశారు. సోమవారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో అమాయక మహిళలపై లైంగిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ పాస్టర్స్ క్రిస్టియన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గోనే సల్మాన్ రాజ, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ జయప్రకాశ్, పాస్టర్స్ నల్లగొండ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐజాక్ రాము, డిజి అబ్రహం, జేమ్స్ ట్రెజరర్, పాస్టర్ ప్రదీప్ సామ్యూల్, కట్ట మోజెస్ పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

మర్రిగూడ : మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కేంద్ర ప్రభుత్వం వెంటనే శిక్షించాలని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పీఏసీఎస్ చైర్మన్ యాదయ్య, రాజాపేట సర్పంచ్ బిచ్చునాయక్, దళితబంధు జిల్లా కమిటీ సభ్యులు లపంగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


నల్లగొండలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న రవీంద్రకుమార్, బండా నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి


మునుగోడు : క్రీడా సామగ్రి అందజేస్తున్న కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి


నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం నల్లగొండ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు ఆధ్వర్యంలో సోమవారం కనగల్ క్రాస్‌రోడ్డులో ఘనంగా నిర్వహించారు. బషీరొద్దీన్, సుధాకర్‌రెడ్డి, జియావుద్దీన్, పరమేష్, కృష్ణయ్య, సైదులు, జయశంకర్‌గౌడ్, యాదయ్య, శంకర్, నరేష్, వెంకన్న ఉన్నారు.

చిట్యాల : కేటీఆర్ జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, సర్పంచ్ వాణి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, ఎంపీటీసీ అంజమ్మస్వామి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క సైదులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి క్యాంప్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసగౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మీనగేష్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, పల్లె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : టీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేతేపల్లిలో ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు. మార్కెట్ చెర్మన్ తేజస్వీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ మురళి, వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, చంద్రమౌళి పాల్గొన్నారు.

మునుగోడు : కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ స్మైల్‌లో భాగంగా మునుగోడులో కూసుకుంట్ల కమలమ్మజంగారెడ్డి ఫౌండేషన్‌చైర్మన్ కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, పోలగోని సైదులుగౌడ్, నాగరాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : కేటీఆర్ జన్మదిన వేడుకలను గట్టుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, హనుమంతు, సత్తయ్య, మాజీ సర్పంచ్ ముత్తిరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు మాదగాని సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి గణేశ్ పాల్గొన్నారు.

చండూరు : కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో చండూరులో ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య, లపంగి నర్సింహ పాల్గొన్నారు. అదేవిధంగా ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ఆధ్వర్యంలో పాకగూడెంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కంచుకట్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మర్రిగూడ : అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు బూత్‌లలో ఉన్నట్లయితే ఒకే పోలింగ్ బూత్‌లోకి సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, అఖిలపక్ష నాయకులు ఏర్పుల యాదయ్య, ఈదుల భిక్షంరెడ్డి, తోటకూరి శంకర్, పగడాల లింగయ్య, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అవగాహన

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కోరారు. మూసీ నది పరివాహక ప్రాంత మత్స్యకారులకు కేజీ కల్చర్ చేపల పెంపకంపై మండలంలోని వల్లభాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రవి, యాదగిరి, రాజేష్, వెంకటనారాయణ, చిరంజీవి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మామిడి పరమేష్ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి ఆ గ్రామ జెడ్పీహెచ్ఎస్ లో 2000–01 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న విద్యార్థులు అరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రొండి వెంకటేష్, రొండి సైదులు, పాకాల రవి, కొండ నాగేష్, అజ్మత్, పెర్క సైదులు, గురిజ లెనిన్, గురిజ యాదగిరి, లోడే సత్యనారాయణ, శివశంకర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


చండూరులో...

నకిరేకల్ : నకిరేకల్‌లోని ఏవీఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 2008–09 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం నకిరేకల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి గురువులను, పాఠశాల అధినేత, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతుల వెంకటనారాయణ, సత్యనారాయణ, రాములు, ఇక్బాల్ అహ్మద్, నరసింహరెడ్డి, డీవీ నరసింహరెడ్డి, భిక్షమాచారి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండల కేంద్రంలోని నేతాజీ పాఠశాలలో 2002–03 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పూర్తి చేసిన విద్యార్థులు సోమవారం చండూరులో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కట్టెకోల వెంకటరావు, మహమ్మద్ షరీఫ్, తాడిశెట్టి వెంకన్న, పల్లె యాదయ్య, ఖలీల్, ఆంజనేయులు చంద్రశేఖర్, హరిప్రసాద్, సంధ్యారాణి, మాధవి పాల్గొన్నారు.

తహసీల్దార్లకు ప్రత్యేక సమావేశం

నల్లగొండ : నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లతో సోమవారం ఆర్డీఓ రవి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 58, 59 జీఓకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. డబుల్ బెడ్ రూంలకు సంబంధించి విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కనీస వేతనం అమలు చేయాలి

నల్లగొండ : తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట కాంట్రాక్టు ఉద్యోగ సంఘం నాయకులు ధర్నా చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

నల్లగొండ టౌన్ : మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆరోగ్య మహిళా విభాగంలో ఏఎస్ఎంగా పనిచేస్తున్న కరిష్మా తన సొంత ఖర్చులతో కాన్పుల వార్డు, చిన్న పిల్లల వార్డులో పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, అండాలు, మాధవి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న కరిష్మా